ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

మంగళవారం 12-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 331 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# ఎంఎంటీఎస్ ఆధునీకరణ

## మెట్రో, ఆర్టీసీతో అనుసంధానం

- కామన్ టికెట్ విధానం
- ప్రజారవాణాపై సర్కార్ ఫోకస్
- స్టేషన్లకు ఆధునిక హంగులు
- 2050 టార్గెట్ ఫిక్స్
- బస్ కనెక్టివిటీ బలోపేతం
- మల్టీలెవల్ పార్కింగ్ ప్లాన్
- ఫీడర్ సర్వీసులకు గ్రీన్ సిగ్నల్
- రహదారుల విస్తరణ వేగం
- ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు
- క్యూర్‌లో భారీ మొబిలిటీ ప్లాన్



ప్రజారవాణా మార్గాలపై సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే హైదరాబాద్ మెట్రోరైలు స్వాధీనం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఎంఎంటీఎస్ రైలు వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు ఎంఎంటీఎస్, మెట్రోరైలు, ఆర్టీసీలను అనుసంధానంలో భాగంగానే కామన్ టికెటింగ్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. 2050 వరకు క్యూర్ పరిధిలో 50 శాతం ప్రజారవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకనుగుణంగా ఎంఎంటీఎస్ స్టేషన్లను ఆధుణీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ విభాగాలను ప్రభుత్వం ఆదేశించింది.

ఎంఎంటీస్ స్టేషన్లకు ఆధునిక హంగులు

ఎంఎంటీఎస్ స్టేషన్లు అధ్వాన్నంగా ఉన్నాయి. వీటిని ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి హెచ్ఎండీఏ చర్యలు తీసుకోనుంది.ప్రయాణికులకు వెయిటింగ్ ఫెసిలిటీ సెంటర్లను సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మిగతాది 2 లో..

# ఖరీఫ్ సీజన్‌కు రైతులు సన్నద్ధం

## యూరియా సరఫరాపై మంత్రి తుమ్మల సమీక్ష




రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని అన్నదాతలకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో పాటు వివిధ రసాయన ఎరువుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థలో డిజిటల్ విప్లవం

## 'వన్ కేస్, వన్ డేటా' విధానాన్ని ప్రకటించిన సీజేఐ




దేశవ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయస్థానాల కేసుల డేటాను ఒకే గొడుగు కిందకు తెచ్చే లక్ష్యంతో సుప్రీంకోర్టు సరికొత్త డిజిటల్ వ్యవస్థను ప్రారంభించింది. సోమవారం కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కాగానే, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ప్రతిష్టాత్మకమైన 'వన్ కేస్, వన్ డేటా' విధానంతో పాటు 'సు-సహాయ్' అనే ఏఐ ఛాట్‌బాట్‌ను ఆవిష్కరించారు.

# ప్రధాని మోడీ సూచనలు వైఫల్యానికి నిదర్శనం: రాహుల్ గాంధీ




భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలో భాగంగా దేశ ప్రజలకు పలు సూచనలు చేసి విషయం తెలిసిందే. ఈ సూచనలపై దేశవ్యాప్తంగా ప్రజలు వివిధ కోణాల్లో చర్చించుకుంటున్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోడీ సూచనలు వైఫల్యానికి నిదర్శనమని తీవ్ర విమర్శలు చేశారు.పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి పౌరులు కొన్ని త్యాగాలు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ వేదికగా పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

# మరో ట్విస్ట్ ఇచ్చిన విజయ్

## స్టాలిన్‌తో భేటీకి నిర్ణయం!




తమిళనాడు రాజకీయాల్లో సినిమాలను తలపించే ట్విస్టులు నమోదు అవుతున్నాయి. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక సీఎం విజయ్ తీసుకుంటున్న నిర్ణయాలు సంచలనంగా మారాయి. సీఎంగా తన తొలి స్పీచ్‌లోనే గత ప్రభుత్వం చేసిన అప్పులపై సంచలన ఆరోపణలు చేసిన విజయ్ సోమవారం మరో ట్విస్ట్ ఇచ్చారు. ఆయన త్వరలో మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్‌తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా స్టాలిన్‌ను కలవాలని నిర్ణయించుకున్నట్లు తమిళ మీడియా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# కాంగ్రెస్‌ను ముస్లిం లీగ్, మావోయిస్టులతో పోలుస్తారా?

## మోడీపై వీహెచ్ ధ్వజం




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా హాట్ టాపిక్ అవుతున్నాయి. మోడీ కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఎంఎంసి (ముస్లిం లీగ్ – మావోయిస్ట్ కాంగ్రెస్) అని సంబోధించడాన్ని తాజాగా ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ తప్పుబట్టారు. దేశం కోసం ప్రాణాలర్పించి చరిత్ర కలిగిన పార్టీని ఇలాంటి పేర్లతో పిలవడం ప్రధాని పదవికి తగదని ఆయన విమర్శించారు.

# కేరళ సీఎం అభ్యర్థి ఎంపికపై బిగ్ సస్పెన్స్

## రంగంలోకి దిగిన హేమాహేమీలు!




కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అద్భుత విజయాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి సంబంధించిన అంశంపై ఏఐసీసీ హైకమాండ్ తుది నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో హైకమాండ్ ఆదేశాల మేరకు వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల వంటి కీలక నేతలు రంగంలోకి దిగారు. రాబోయే ఎన్నికలు, ప్రస్తుత పార్టీ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, కేరళ కాంగ్రెస్ నాయకత్వంలో సమన్వయం సాధించేందుకు ఢిల్లీ వేదికగా చర్చలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సిట్టింగ్ లీడర్లు, సీనియర్ల మధ్య విభేదాలు రాకుండా చూడాలని హైకమాండ్ భావిస్తోంది.

# సింగపూర్‌లో మంత్రి నారా లోకేష్

## పెట్టుబడుల వేట

### కీలక కంపెనీల సీఈవోలతో వరుస భేటీలు



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం సింగపూర్‌లో బిజీబిజీగా పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాలతో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో జరిగిన 'జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ' సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధి ప్రాజెక్టుల్లో సింగపూర్ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు.

# ఖరీఫ్ సీజన్‌కు రైతులు సన్నద్ధం

## యూరియా సరఫరాపై మంత్రి తుమ్మల సమీక్ష



రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని అన్నదాతలకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో పాటు వివిధ రసాయన ఎరువుల కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు జరిగిన ఎరువుల కేటాయింపులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటి వరకు వివిధ కంపెనీల నుంచి రాష్ట్రానికి చేరుకున్న యూరియా నిల్వలు, జిల్లాల వారీగా ఉన్న డిమాండ్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. కంపెనీలు తమకు కేటాయించిన కోటాను సకాలంలో రాష్ట్రానికి చేరవేయాలని మంత్రి ఆదేశించారు.

నానో యూరియాపై రైతుల్లో అవగాహన పెంచాలి..

సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు క్షేత్రస్థాయిలో వివరించాలని పేర్కొన్నారు. దీంతో రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, పర్యావరణానికి మేలు జరుగుతుందని, భూసారం దెబ్బతినకుండా ఉంటుందని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ఎరువుల రవాణా, పంపిణీలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని, బ్లాక్ మార్కెట్ పై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువుల లభ్యతపై ఎప్పటికప్పుడు నివేదికలు అందజేసి, కృత్రిమ కొరత సృష్టించే వారిపై నిఘా ఉంచాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# న్యాయ వ్యవస్థలో డిజిటల్ విప్లవం

## 'వన్ కేస్, వన్ డేటా' విధానాన్ని ప్రకటించిన సీజేఐ




దేశవ్యాప్తంగా ఉన్న అన్ని న్యాయస్థానాల కేసుల డేటాను ఒకే గొడుగు కిందకు తెచ్చే లక్ష్యంతో సుప్రీంకోర్టు సరికొత్త డిజిటల్ వ్యవస్థను ప్రారంభించింది. సోమవారం కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కాగానే, భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ప్రతిష్టాత్మకమైన 'వన్ కేస్, వన్ డేటా' విధానంతో పాటు 'సు-సహాయ్' అనే ఏఐ ఛాట్‌బాట్‌ను ఆవిష్కరించారు.

వన్ కేస్.. వన్ డేటా సిస్టమ్ ఇదే..

భారత్‌లో ఉన్న వివిధ కోర్టుల మధ్య సమాచార అంతరాన్ని తగ్గించడానికి ఈ వ్యవస్థను రూపొందించారు. దీంతో ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టులు, జిల్లా కోర్టులు, తాలూకా కోర్టుల డేటా అంతా లింక్ చేయనున్నారు. ఒక కేసు కింది కోర్టు నుంచి పై కోర్టుకు వెళ్లినప్పుడు, ఆ కేసు పూర్తి వివరాలు, పూర్వాపరాలను అధికారులు, న్యాయమూర్తులు సులభంగా యాక్సెస్ చేయవచ్చు. కేసుల ప్రస్తుత స్థితి వెరిఫై చేయడం ఇప్పుడు మరింత వేగవంతం, సులభం కానుంది. భారతదేశ చరిత్రలో ఇలాంటి సమగ్ర డేటా ఇంటిగ్రేషన్ జరగడం ఇదే తొలిసారి అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు.

'సు-సహాయ్' ఏఐ ఛాట్‌బాట్

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సహకారంతో సుప్రీంకోర్టు రిజిస్ట్రీ అభివృద్ధి చేసిన 'సు-సహాయ్' అనే ఏఐ ఆధారిత అసిస్టెన్స్ ఛాట్‌బాట్‌ను కూడా సీజేఐ ప్రారంభించారు. ఇది సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. కక్షిదారులు, న్యాయవాదులు సుప్రీంకోర్టు సేవలను ఎలా పొందాలో, గైడ్‌లైన్స్ ఏమిటో తెలుసుకోవడానికి ఈ ఛాట్‌బాట్ సులభమైన ఇంటర్‌ఫేస్‌ను అందించనుంది. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. ఈ సాంకేతిక పరిజ్ఞానం వల్ల న్యాయ ప్రక్రియలో జాప్యం తగ్గుతుందని, న్యాయం అందరికీ మరింత సులభంగా అందుబాటులోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల సిక్కింను దేశంలోనే మొట్టమొదటి 'పేపర్‌లెస్ జుడిషియరీ'గా ప్రకటించిన సీజేఐ, ఇప్పుడు దేశవ్యాప్త డేటా ఇంటిగ్రేషన్‌తో మరో ముందడుగు వేశారు.

# కాంగ్రెస్‌ను ముస్లిం లీగ్, మావోయిస్టులతో పోలుస్తారా? మోడీపై వీహెచ్ ధ్వజం

మొదటి పేజీ తరువాయి



మావోయిస్టుల హింస వల్లే కారణంగానే ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణత్యాగం చేశారన్నారు. అలాంటిది మావోయిస్టులతో కాంగ్రెస్‌ను ముడిపెట్టడం అన్యాయం అన్నారు. ఇక దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు సైతం కీలక పాత్ర పోషించారని వారిని కించపరిచేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రధాని వ్యాఖ్యలపై పోలీసులపై చట్టప్రకారం చర్యలు తీసుకునేలా పోలీసులను కలిసి ఫిర్యాదు చేస్తానన్నారు. ఓబీసీలను కూడా కులగణనలో చేర్చకపోతే ఎవరూ ఈ జనగణనలో పాల్గొనవద్దని ఓబీసీలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని మోడీ సూచనలు వైఫల్యానికి నిదర్శనం: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి



ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. ప్రధాని చేసిన ఈ సూచనలు ఆయన ప్రభుత్వ పన్నెండేళ్ల వైఫల్యానికి నిదర్శనమని రాహుల్ విమర్శించారు.

ఏది కొనాలి, ఎక్కడికి వెళ్లాలి అనే విషయాలను కూడా ప్రజలకు వివరించాల్సిన దుస్థితికి దేశాన్ని తీసుకొచ్చారని ఆయన మండిపడ్డారు. ప్రధాని పిలుపును కేవలం ఉపదేశాలుగా కాకుండా, ప్రభుత్వ అసమర్థతకు సాక్ష్యాలుగా పరిగణించాలని రాహుల్ పేర్కొన్నారు. ప్రతిసారీ వైఫల్యాల బాధ్యతను ప్రజలపైకి నెట్టి, ప్రభుత్వం జవాబుదారీతనం నుంచి తప్పించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దేశాన్ని నడపడం ఇకపై ప్రస్తుత ప్రధాని వల్ల కాదని, ఆయన అధికారంలో ఉండటం వల్ల దేశ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని రాహుల్ తన ట్వీట్‌లో ఘాటుగా విమర్శించారు.

# మరో ట్విస్ట్ ఇచ్చిన విజయ్ స్టాలిన్‌తో భేటీకి నిర్ణయం!

మొదటి పేజీ తరువాయి



బలనిరూపణ కోసమా మర్యాద కోసమా?:

స్టాలిన్ తో భేటీ కావాలన్న విజయ్ ఆలోచన వెనుక అసలు వ్యూహం ఏంటనేది ఆసక్తిగా మారింది. టీవీకే సహా మొత్తం ఆరు పార్టీలతో మద్దతుతో విజయ్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు మొత్తం 120 మంది సభ్యుల బలాన్ని గవర్నర్ కు చూపించి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన గవర్నర్ ఆర్లేకర్ ఈ నెల 13వ తేదీన అసెంబ్లీలో బలనిరూపణ ద్వారా మెజారిటీ చూపాలని గవర్నర్ సూచించారు. ఈ నేపథ్యంలో తమ ప్రత్యర్థి డీఎంకే చీఫ్ తో విజయ్ భేటీ కాబోతున్నారనే ప్రచారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాశంగా మారింది. మర్యాదపూర్వకంగానే స్టాలిన్‌తో విజయ్ భేటీ కావాలని నిర్ణయించుకున్నారా లేక బలనిరూపణ విషయంలో ఎలాంటి తేడా జరగకుండా ఉండేందుకు ఈ ఎత్తుగడ వేశారా అనేది ఉత్కంఠగా మారింది. ఇదే నిజమైతే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ కు ఇది తొలి కీలక రాజకీయ భేటీ కానుంది. తమిళనాడులో కొత్త ప్రభుత్వానికి ఇది ఆసక్తికరమైన ప్రారంభంగా మారబోతోంది అనే టాక్ వినిపిస్తోంది.

# సింగపూర్‌లో మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల వేట

## కీలక కంపెనీల సీఈవోలతో వరుస భేటీలు



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం సింగపూర్‌లో బిజీబిజీగా పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాలతో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యాలయంలో జరిగిన 'జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ' సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధి ప్రాజెక్టుల్లో సింగపూర్ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు.

అలాగే ఈ పర్యటనలో భాగంగా సోమవారం మధ్యాహ్నం కమోడిటీస్ ఇంటెలిజెన్స్ సెంటర్ సీఈవో, సీఎఫ్ఓలతో భేటీ అయ్యారు. మంత్రి, సాంకేతిక రంగంలో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. అనంతరం ప్రముఖ డిజైనింగ్ సంస్థ 'డీపీ ఆర్కిటెక్ట్స్' ప్రతినిధులతో సమావేశమై స్మార్ట్ సిటీ ప్లానింగ్, అమరావతి అభివృద్ధిపై చర్చించనున్నారు. ఏపీ నుంచి వెళ్లిన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షిస్తూ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాలన, విద్యను రాష్ట్రానికి అందించడమే లక్ష్యంగా లోకేష్ ఈ పర్యటనను కొనసాగిస్తున్నారు.

# ఎంఎంటీఎస్ ఆధునీకరణ

## మెట్రో, ఆర్టీసీతో అనుసంధానం



ప్రజారవాణా మార్గాలపై సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే హైదరాబాద్ మెట్రోరైలు స్వాధీనం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఎంఎంటీఎస్ రైలు వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు ఎంఎంటీఎస్, మెట్రోరైలు, ఆర్టీసీలను అనుసంధానంలో భాగంగానే కామన్ టికెటింగ్ వ్యవస్థను ప్రవేశపెడుతున్నారు. 2050 వరకు క్యూర్ పరిధిలో 50 శాతం ప్రజారవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకనుగుణంగా ఎంఎంటీఎస్ స్టేషన్లను ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ విభాగాలను ప్రభుత్వం ఆదేశించింది.

ఎంఎంటీస్ స్టేషన్లకు ఆధునిక హంగులు

ఎంఎంటీఎస్ స్టేషన్లు అధ్వాన్నంగా ఉన్నాయి. వీటిని ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి హెచ్ఎండీఏ చర్యలు తీసుకోనుంది. ప్రయాణికులకు వెయిటింగ్ ఫెసిలిటీ సెంటర్లను సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. స్టేషన్లలో గ్రీనరీ, ల్యాండ్ స్కేపింగ్ డెవలప్ చేయనున్నారు. బస్ స్టాప్‌లను ఏర్పాటు చేయడంతోపాటు ప్రయివేటు షేరింగ్ వాహనాలను అనుసంధానం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. బైకులు, కార్ల పార్కింగ్ కోసం మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే నాంపల్లిలో మెట్రోరైలు స్టేషన్ వద్ద మల్టీలెవల్ పార్కింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు.

2050 వరకు 50 శాతం ప్రజారవాణా

క్యూర్ పరిధిలో 2050 నాటికి 50 శాతం ప్రజారవాణా మార్గాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సమగ్ర ట్రాఫిక్, రవాణా అధ్యయనం (సీటీటీఎస్)-2011 దీన్ని సవరించి 2017లో మరోసారి అధ్యయనం చేశారు. అందులో భాగంగానే జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఎస్ఆర్డీపీ ప్రాజెక్టులను చేపట్టారు. 25కుపైగా ఫ్లైఓవర్లను పూర్తిచేశారు. హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్ఆర్డీసీఎల్) ఆధ్వర్యంలో ఫ్లైఓవర్లు, అనుసంధాన రహదారులు, స్కైవాక్‌లను చేపట్టారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్-2050లో కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్(సీఎంపీ) నివేదిక సైతం రెడీ అయింది. ప్రజారవాణాలో చేపట్టాల్సిన అంశాలకు సంబంధించిన సిఫార్సులు చేసింది.

రహదారుల విస్తరణ

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లో నార్త్ నుంచి సౌత్, వెస్ట్ నుంచి ఈస్ట్ వరకు 51 ఎంఎంటీఎస్ స్టేషన్లు ఉన్నాయి. వీటి చుట్టుపక్కల అనుసంధాన రహదారులను విస్తరించడం, అవసరమైన చోట యుటిలిటీ లైన్లను మార్చడం, ఉన్న రోడ్ మార్గాలను మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ బాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించారు. ప్రయాణికులు రద్దీ ఉన్న ఎంఎంటీఎస్ స్టేషన్లకు బస్‌స్టాప్‌లను మరింత దగ్గరగా మార్చడం, జనసాంద్రత ఎక్కువగా ఉన్న నివాస--వాణిజ్య ప్రాంతాలకు అనుగుణంగా బస్సు మార్గాలను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎంఎంటీఎస్ స్టేషన్ల నుంచి సమీప కాలనీలకు ప్రైవేట్ ఫీడర్ సేవలు (షేర్డ్ వాన్లు/షటిల్‌లు) ప్రవేశపెట్టనున్నారు. ప్రతి ఎంఎంటీఎస్ స్టేషన్‌కు సమీపంలోని బస్‌స్టాప్‌లు, మార్గాలను మ్యాపింగ్ చేసి స్టేషన్ అనుసంధానం చేయనున్నారు. మెట్రో స్టేషన్ల సమీపంలోని బస్‌స్టాప్‌లను సక్రమంగా అనుసంధానించి, రహదారులపై పాదచారుల ప్రమాదకర కదలికలను నివారించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు.

# కేరళ సీఎం అభ్యర్థి ఎంపికపై బిగ్ సస్పెన్స్ రంగంలోకి దిగిన హేమాహేమీలు!

మొదటి పేజీ తరువాయి



రేసులో కీలక నేతలు..

అయితే, కేరళ ముఖ్యమంత్రి కేసులో ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న వీడీ సతీశన్ తన వాగ్ధాటితో విజయన్ ప్రభుత్వంపై గళమెత్తారు. పార్టీలోని అన్ని వర్గాల ప్రజలకు ఆయనకు సంబంధాలు ఉండటంతో ఆయన సీఎం రేసులో ముందున్నారు. ఇక ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శిగా ఉన్న కేసీ వేణుగోపాల్‌కు హైకమాండ్ వద్ద మంచి పట్టు ఉంది. అదేవిధంగా పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడిగా ఉన్న చెన్నితాల రమేశ్ అనుభవాన్ని పార్టీ వినియోగించుకోవాలని చూస్తోంది. దీంతో రాష్ట్ర నాయకత్వంలో సీఎంగా ఎవరికి బాధ్యతలు అప్పగించాలనే దానిపై కార్యకర్తల అభిప్రాయాలను కూడా హైకమాండ్ పరిగణనలోకి తీసుకుంటున్నారు.

# మైనార్టీ సంక్షేమానికి రూ.3,769 కోట్లు.. విద్య, ఉపాధికే ప్రాధాన్యం!



మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుతూ అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీ సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ పరిశీలిస్తే 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 3,003 కోట్లు కేటాయించారు. 2025-26లో రూ. 3,591 కోట్లను కేటాయించగా, ఈ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,769 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. గతేడాదితో పోలిస్తే రూ. 178 కోట్లు పెరిగాయి. ఈ కేటాయింపుల్లో ప్రధానంగా విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్కాలర్‌షిప్‌లు, మహిళా సంక్షేమ పథకాలు, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి రుణాలు, విద్య, హజ్ సదుపాయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులపై ప్రభుత్వ దృష్టి సారించింది. ఈ ఏడాదిలో బడ్జెట్ కేటాయింపులను ఆయా రంగాలను పరిశీలిస్తే ప్రధానంగా ఈ ఏడాది కొత్తగా తెలంగాణ మైనార్టీల రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, వంటశాలల ఆధునీకరణ కోసం రూ. 25 కోట్లను కేటాయించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇంటర్మీడియట్ నుంచి పీజీ స్థాయి వరకు వృత్తివిద్యాకోర్సుల్లో చదివే వారి కోసం రూ.120 కోట్లు, ఇంటర్మీడియట్ నుంచి పీజీ స్థాయి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 100 కోట్లను కేటాయించారు. దీని ద్వారా 66వేల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నట్లుగా అధికారులు తెలిపారు. దీంతోపాటుగా మైనార్టీల సీఎం విదేశీ విద్యా పథకానికి రూ. 130 కోట్లు, తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్‌కి రూ. 4 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి రూ. 790 కోట్ల నిధులను బడ్జెట్‌లో పేర్కొన్నారు.

విభిన్న పథకాల అమలు..

రాష్ట్రంలో ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను అందిస్తోంది. ఫకీర్/దూదేకుల, బలహీన ముస్లిం వర్గాలకు మోపడ్ల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో అర్హులైన వారికి జీవనోపాధి కోసం మోపెడ్ల కొనుగోలు, లబ్ధిదారుడికి గరిష్టంగా ఒక లక్ష వరకు యూనిట్ ఖర్చుతో 500 మోపడ్లను పంపిణీ చేయనున్నారు. ఇక ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం కింద మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కోసం వితంతువులు, అనాథలు, ఒంటరి మహిళలు/పెండ్లికాని మహిళలకు ఒక్కసారి గ్రాంట్‌గా రూ.50 వేలు ఆర్థిక సాయం 5వేలమందికి అందిస్తారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం కింద స్వయంఉపాధి కల్పన కోసం ఈ ఏడాది 26,008 కుట్టుమిషన్లు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ-బైకుల పంపిణీ పథకం ద్వారా మైనార్టీ కార్పొరేషన్ తరఫున రూ.150 కోట్లతో 3,150 మంది యువతకు బైక్‌లు అందించనున్నారు. రాష్ట్రంలోని ముస్లింలు, బౌద్ధులు, సిక్కులు, పార్శీలు, జైనుల వంటి మైనార్టీలకు విభిన్న రంగాల్లో ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

హజ్ యాత్రికులకు గుడ్‌న్యూస్..

హజ్ యాత్రకు సంబంధించి ఈ ఏడాది ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 4 కోట్లు కేటాయించింది. దాదాపు 7,000 మంది నమోదు చేసుకోగా ప్రతి యాత్రికుడిపై పడే అదనపు భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి యాత్రికుడికి రూ. 10 వేల రూపాయల ఉపశమనం కలుగనున్నట్లుగా అధికార వర్గాలు తెలిపాయి.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం రద్దు త్వరలో అమల్లోకి వీబీ-జి రామ్ జి చట్టం




కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ఉపాధి కల్పన కోసం ప్రతిష్టాత్మకమైన 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025' (వీబీ-జి రామ్ జి-2025) అమలుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఏడాది జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా ఈ కొత్త చట్టం అమల్లోకి రానుంది. 20 ఏళ్ల క్రితం నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 స్థానంలో ఈ కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను ప్రభుత్వం తీసుకువచ్చింది. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగా ఈ మార్పులు చేసినట్లు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ పేర్కొంది.

గ్రామీణ కార్మికులకు మరింత భరోసా

ఈ కొత్త చట్టం ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కల్పించే చట్టబద్ధమైన ఉపాధి దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు. దీనివల్ల గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయ భద్రత లభించడంతో పాటు గ్రామీణాభివృద్ధి వేగం పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకం అమలు కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.95,692 కోట్ల భారీ కేటాయింపులు చేసింది. వేతన చెల్లింపుల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిర్ణీత సమయంలోగా చెల్లింపులు జరిగేలా ఈ చట్టంలో కఠిన నిబంధనలు చేర్చారు. మరీ ముఖ్యంగా.. పని కోరిన వారికి నిర్ణీత సమయంలోగా పని కల్పించలేకపోతే, వారికి నిరుద్యోగ భృతిని అందించే నిబంధనను కూడా ఈ చట్టంలో పొందుపరిచారు. ఇది గ్రామీణ కార్మికులకు మరింత భరోసానిస్తుంది. వేతనాల పంపిణీలో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు పటిష్టమైన సాంకేతిక వ్యవస్థను కూడా ప్రభుత్వం రూపొందించింది.

ఈ పథకంలో మహిళా కార్మికుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు చట్టం ఒక వినూత్న నిబంధనను ప్రవేశపెట్టింది. పని ప్రదేశాల్లో శిశు సంరక్షణ కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నారు. పని స్థలంలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే, వారిని చూసుకోవడానికి ఒక మహిళా కార్మికురాలిని ప్రత్యేకంగా నియమిస్తారు. దీనివల్ల మహిళలు ఎటువంటి ఆందోళన లేకుండా తమ పనిని కొనసాగించే అవకాశం కలుగుతుంది.

# రాజపేటలో అభివృద్ధి పనుల జోరు


## పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




ఇది కద నిజం, రాజపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత మండల కేంద్రంలోని పురాతన శివాలయాన్ని సందర్శించిన ఆయన, భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. అనంతరం పుట్ట హనుమాన్ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన ల్యాబ్ భవనం, అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కల్పించడం ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెబుతూ, విద్యార్థులతో నేరుగా ముచ్చటించి వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వేసవి ఎండల నుండి రక్షణ కోసం విద్యార్థులు, యువతకు ఉచిత సమ్మర్ క్యాప్‌లను పంపిణీ చేశారు. గ్రామీణాభివృద్ధి, విద్య, ఆధ్యాత్మిక రంగాల సమగ్ర వికాసమే ధ్యేయంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలే లక్ష్యం

## చిన్న గౌరయపల్లిలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటన

ఇది కద నిజం: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, రాజపేట మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత చిన్న గౌరయపల్లి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఆయన, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రాధాన్యతని, కొత్త భవనాల ద్వారా ప్రజలకు పాలన మరింత చేరువవుతుందని పేర్కొన్నారు. అనంతరం రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ మార్కండేయ స్వామి ఆలయాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే, ఆధ్యాత్మిక కేంద్రాలు గ్రామ వికాసానికి తోడ్పడతాయని తెలిపారు. పర్యటనలో భాగంగా చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టం అందరికీ సమానంగా ఉండాలి

## కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



ఇది కద నిజం:రాష్ట్రంలో పేదలకు ఒక న్యాయం, మంత్రుల పిల్లలకు మరో న్యాయం జరుగుతోందని, ఇది తెలంగాణ ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మైనార్టీలు, మహిళలు, విద్యార్థుల రక్షణపై గతంలో ప్రభుత్వాలు చేసిన ప్రకటనలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని వారు విమర్శించారు. ముఖ్యంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసులో ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోకపోవడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సామాన్యులపై ఇటువంటి కేసులు ఉంటే తక్షణమే స్పందించే యంత్రాంగం, అధికార పార్టీ నాయకుల విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తోందని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమేనని, బాధితురాలైన మైనర్ బాలికకు తక్షణమే న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, తప్పు చేసిన వారు ఎవరైనా సరే వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితురాలి కుటుంబం సమాజంలో తలెత్తుకుని జీవించేలా భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ మీడియా సమావేశంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీను, సీనియర్ నాయకులు జంగ్లీ రాజు, జంగాల మురళి యాదవ్, రావుల సతీష్, పనస సంతోష్ తదితరులు పాల్గొని ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

## మూడు ట్రాక్టర్ల సీజ్, కేసు నమోదు



ఇది కద నిజం,పిట్లం, మే 11: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. మండలంలోని కారేగావ్ గ్రామ శివారులో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సోమవారం ఉదయం పోలీసులు పట్టుకున్నారు. పిట్లం ఎస్ఐ ఆంజనేయులు తన సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో ఈ ట్రాక్టర్లు పట్టుబడ్డాయి. అనంతరం ఆ వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# అనారోగ్యంతో బాధపడుతూ వృద్ధుడి ఆత్మహత్య



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 11 : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన పెద్దోళ్ల బాలయ్య (78) అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, బాలయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, కడుపునొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో 10-05-2026 సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పిట్లం ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 11: పిట్లం మండలంలోని హరిజనవాడలో నేడు ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ మీర్జా అవేజ్ బేగ్, జీపీ కార్యదర్శి బలరాం పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల పార్టీ అధ్యక్షుడు మెగావత్ రవీందర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఇమ్రోజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలరాజ్, బాలు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు గృహ వసతి కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా చేసే ప్రభుత్వ ధ్యేయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం తో ఆసుపత్రిలో సేవలందివ్వాలి

## మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా టెక్కలి జిల్లా ఆసుపత్రిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన మంత్రి, రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు.

వైద్య సేవలు ప్రజలకు మరింత మెరుగ్గా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది మానవత్వంతో సేవలు అందించాలని మంత్రి పేర్కొన్నారు.

అస్పత్రిలో మందుల లభ్యత, వైద్యుల హాజరు, పారిశుద్ధ్య పరిస్థితులు, అత్యవసర సేవల నిర్వహణపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ఇతర సదుపాయాలు ఏమైన అవసరమైతే నివేదిక అందిస్తే సమకూర్చుతానని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.



# బండి సంజయ్ కుమారుడిని తక్షణమే అరెస్ట్ చేయాలి



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : కామారెడ్డి జిల్లా పిట్టం మండల కేంద్రంలోని సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకట్ రామ్ రెడ్డి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథను తక్షణమే అరెస్ట్ చేయాలని మాజీ ఏఎంసీ ఛైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పిట్లంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చట్టం అందరికీ సమానమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార బలంతో తప్పులను కప్పిపుచ్చడం సరికాదని పేర్కొన్న ఆయన, పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం చేయాలని సూచించారు.

# కంకిపాడు మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన

## హోంమంత్రి వంగలపూడి అనిత


కృష్ణా జిల్లా కంకిపాడులో ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని సోమవారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు సాంకేతిక సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుమారు రూ. 2.75 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో వాహనాల పార్కింగ్, మొదటి అంతస్తులో పోలీస్ స్టేషన్ కార్యాలయం, రెండో అంతస్తులో సర్కిల్ కార్యాలయం, మూడో అంతస్తులో సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన హోంమంత్రి అనితకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రతి అంతస్తులోని గదులు, సాంకేతిక వనరులు, ప్రజలకు అందించనున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 25 ఐపీ ఆధారిత లైవ్ కెమెరాలను కూడా హోంమంత్రి ప్రారంభించారు. మానిటరింగ్ స్టేషన్ ద్వారా వాటి పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.



అలాగే గన్నవరం నియోజకవర్గంలోని ఆత్కూరులో నూతన పోలీస్ స్టేషన్ భవనాలను కూడా హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర కలిసి ప్రారంభించారు. అనంతరం రూ. 1.20 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మహిళలపై నేరాల నియంత్రణలో కృష్ణాజిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. నేరాల నియంత్రణలో జిల్లా రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానం పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందిస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, జిల్లా ఎస్పీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పోలీసింగ్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హోంమంత్రి పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో కూడిన పోలీస్ స్టేషన్లు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందిస్తాయని, మహిళలు, చిన్నారులు భయపడకుండా పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను తెలియజేసే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్ గారు, యార్లగడ్డ వెంకట్రావు గారు, టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి గారు, జనసేన జిల్లా అధ్యక్షులు రామకృష్ణ గారు, ఎంపీపీ విజయలక్ష్మి గారు, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ గారు, ఎస్పీ విద్యాసాగర్ గారు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం పెద్ద తండాలో లావుడియా ఫుల్ బంద్ సీతారాం నాయక్ కుమారుడు కృష్ణవేణి-రాందాస్ వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పల్లవి రాజు నాయక్, స్థానిక సర్పంచ్ అజ్మీర జైపాల్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న వధూవరులు అన్యోన్యంగా ఉంటూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో తారాబాయి, దాసు నాయక్, జ్యోతి బాలు నాయక్, శారద రాము నాయక్, విజయ రఘురాం, అరుణ రాజన్న, వసంత చీమన్ నాయక్, మమత గణపతి, రజిత రాజన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో గోపి నాయక్, ప్రతాప్ నాయక్, మల్లయ్య, కళ్యాణ్, కార్తీక్, పరం సింగ్, రతన్ సింగ్, రంజిత్ నాయక్, నవీన్ నాయక్ సహా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సినిమా న్యూస్

## అభిమానుల నిరీక్షణకు తెర




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 4న థియేటర్లలోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. అయితే రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్‌ను మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ట్రైలర్‌ను మే 18న విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు.

అంతేకాకుండా ఒక ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో రామ్ చరణ్ లుక్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో ఆయన తన వెనుక ఒక మంచాన్ని తగిలించుకుని, ఒక చేతితో ట్రంక్ పెట్టెను, మరో చేతితో వీఐపీ అని రాసి ఉన్న కవర్‌ను పట్టుకుని రైల్వే ట్రాక్‌ను దాటుతూ కనిపిస్తున్నారు. ఈ రా అండ్ రస్టిక్ లుక్ సినిమాపై ఉన్న క్యూరియాసిటీని ఒక్కసారిగా పెంచేసింది. కాగా.. ఈ చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు జగపతి బాబు, దివ్యేందు శర్మ, సాయి కుమార్, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం.. ప్రమోషన్ల విషయంలోనూ తగ్గేదే లే అన్నట్లుగా దూసుకుపోతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న మెగా అభిమానులు సోషల్ మీడియాలో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పోస్టర్‌ను వైరల్ చేస్తున్నారు. మే 18న రాబోతున్న ట్రైలర్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## ఆ పాత్ర నాకు సవాలుగా మారింది

గత ఇరవై ఏళ్లుగా సినీ పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి వేదిక. 'మదరాసి' అనే తమిళ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అందాల భామ, ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు హిందీలోనూ నటించి ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తోంది. ఇటీవల 'ఆడు-3' అనే మలయాళ చిత్రంతో పలకరించిన వేదిక, తాజాగా తన రాబోయే సినిమాల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. వేదిక ప్రస్తుతం రెండు భారీ తమిళ ప్రాజెక్టులలో నటిస్తోంది. "ప్రస్తుతం నేను రెండు సినిమాల షూటింగ్‌లో బిజీగా ఉన్నాను. అందులో ఒకటి భయపెట్టే హారర్ సినిమా కాగా, మరొకటి అద్భుతమైన ఫాంటసీ కథాంశంతో సాగుతుంది. ఈ రెండు చిత్రాల షూటింగ్ దాదాపు పూర్తికావొచ్చింది" అని వెల్లడించింది.

అయితే ఆ సినిమాల పేర్లను మాత్రం ఆమె బయటపెట్టలేదు. ముఖ్యంగా, ఈ సినిమాల్లో తను చేస్తున్న ఒక పాత్ర తనను చాలా కష్టపెట్టిందని వేదిక చెప్పుకొచ్చింది. "ఆ పాత్ర కోసం నేను మునుపెన్నడూ లేనంతగా శ్రమించాను. నా పరిమితులను దాటి ఆ పాత్రలో ఒదిగిపోవడానికి ప్రయత్నించాను. ఇది నా కెరీర్‌లోనే ఒక మొట్టమొదటి విభిన్నమైన అనుభవం. సినిమా థియేటర్లలోకి వచ్చినప్పుడు ఆ పాత్ర కోసం నేను పడ్డ కష్టం ప్రేక్షకులకు స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆమె ఎంతో నమ్మకంగా తెలిపింది. సాధారణంగా సినిమాల్లో అందంగా కనిపించే వేదిక, ఇప్పుడు ఇలా తన నటనకు సవాలు విసిరే పాత్రలను ఎంచుకోవడం చూస్తుంటే, హిట్ కోసం చాలా పకడ్బందీ వేసినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. దీంతో ఆ రెండు సినిమాలు ఏమిటి? ఆమె అంతగా కష్టపడిన ఆ విభిన్నమైన పాత్ర ఎలా ఉండబోతోంది? అని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## త్రిష ఓ పరాన్నజీవి



తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలలో స్టార్ హీరోయిన్గా చక్రం తిప్పిన బ్యూటీలలో త్రిష ఒకరు. ఈమె ఇప్పటికీ కూడా అద్భుతమైన రీతిలో సినిమా అవకాశాలను దక్కించుకుంటూ కెరీర్‌ను ముందుకు సాగిస్తుంది. తమిళ స్టార్ హీరో విజయ్ మరియు త్రిష ఈమధ్య సన్నిహితంగా ఉంటున్న విషయం తెలిసిందే. విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి అద్భుతమైన స్థాయిలో విజయాన్ని అందుకొని తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కూడా అయ్యారు. నిన్న ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంలో కూడా ఈమె హాజరు కావడం జరిగింది. ఇంతలా ఈమె విజయ్‌కు దగ్గరగా ఉంటుండడంతో కొంతమంది ఈ విషయంపై ఘాటుగా స్పందిస్తున్నారు.

ఇక తాజాగా సుచిత్ర కూడా త్రిష గురించి సంచలన వ్యాఖ్యలు చేసింది. సుచిత్ర తాజాగా మాట్లాడుతూ... "నాకు త్రిష అంటే ఏమాత్రం ఇష్టం ఉండదు. విజయ్ అంటే మాత్రం చాలా ఇష్టం, అభిమానం. అందుకే నా అభిప్రాయాన్ని నిష్పక్షపాతంగా చెబుతున్నాను" అంటూ చెప్పింది. విజయ్ ప్రస్తుతం తన తల్లిదండ్రులకు మరియు భార్యకు దూరమై ఒంటరిగా ఉంటున్నారని, ఇలాంటి సమయంలోనే "పరాన్నజీవులు" లాంటి వ్యక్తులు విజయ్ జీవితంలోకి ప్రవేశిస్తున్నారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేసింది. విజయ్ ప్రస్తుత ఒంటరితనాన్ని వాడుకొని కొందరు ఆయనకు భారంగా మారుతున్నారని ఈమె వ్యాఖ్యలు చేసింది. తాజాగా సుచిత్ర చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి.

## ఓజీ సీక్వెల్‌పై భారీ ప్లాన్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో వచ్చిన స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ ఓజీ. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆకలి తీర్చిన ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కుతోంది. ప్రస్తుతం 'ఓజీ 2' స్క్రిప్ట్ పనుల్లో చాలా బిజీగా ఉన్నాడు సుజీత్. మొదటి భాగంలో కేవలం పవన్ కళ్యాణ్ స్వాగ్ మరియు స్టైల్ తో మ్యాజిక్ చేసిన సుజీత్ ఈసారి కథపై మరింత దృష్టి పెట్టారు. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రీక్వెల్ స్టోరీలో సుజీత్ కొత్త క్యారెక్టర్లను పరిచయం చేయబోతున్నారు. జపాన్‌లో 'ఓజాస్ గంభీర' సృష్టించిన అసలు విధ్వంసం ఏమిటి? అతను గ్యాంగ్‌స్టర్‌గా ఎలా ఎదిగాడు? అనే కోణంలో ఈ సినిమా ఉండబోతోంది.

ఇందుకోసం కీలక పాత్రల్లో ప్రముఖ నటీనటులను ఎంపిక చేసే పనిలో సుజీత్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే 'ఓజీ 2' నిర్మాణ బాధ్యతల నుండి డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ తప్పుకున్నట్లు సమాచారం. దీనికి బదులుగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మరియు పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ సంయుక్తంగా ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. నిజానికి సుజీత్ తన తదుపరి చిత్రాన్ని నేచురల్ స్టార్ నానితో 'బ్లడీ రోమియో' చేయాల్సి ఉంది. అయితే నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' షూటింగ్ ఆలస్యం కావడంతో సుజీత్ తన పూర్తి సమయాన్ని 'ఓజీ 2' స్క్రిప్ట్ కోసం కేటాయించారు. నాని డేట్స్ ఖాళీ అయ్యేలోపు 'ఓజీ 2' పనులను ఓ కొలిక్కి తీసుకురావాలని సుజీత్ ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి 'ఓజీ 2' లో సరికొత్త యాక్షన్ ప్యాక్డ్ కంటెంట్ మరియు ఊహించని మలుపులతో సుజీత్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తుఫాను సృష్టించడానికి సిద్ధమవుతున్నాడు.

## సిద్ధమవుతున్న 'చిచోరా'



టాలీవుడ్ నటుడు నితిన్ తన తదుపరి సినిమాను సీతార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో చేయబోతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. నరి, సోమశేఖర్ అనే కొత్త దర్శకులు ఈ సినిమాకి దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను నితిన్ తన సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. ఆయన "hold on boys... CHICHORA getting ready" అంటూ అద్దం ముందు కూర్చొని వెనుక వైపు కనిపించేలా ఉన్న ఫోటోను తన అకౌంట్‌లో పోస్ట్ చేశాడు. దీంతో ఈ సినిమా కోసం నితిన్ పూర్తిగా కొత్త లుక్‌లోకి మారినట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మే 13 నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటించనుండగా, సురేష్ బొబ్బిలి సంగీతం అందించనున్నారు.